JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 19-09-2025
Medchal - Malkajgiri । Friday 19-09-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 114 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 114 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# ట్రంప్, మోదీ స్నేహం మరోసారి హైలైట్

✦ త్వరలో తగ్గనున్న అదనపు టారిఫ్స్..!

✍ జయభేరి, న్యూఢిల్లీ:

సుంకాల పెంపు తర్వాత ఇరు దేశాల మధ్య మొదటిసారి చర్చలు ఈ వారం జరిగాయి. ఈ చర్చలను అమెరికా "పాజిటివ్"గా అభివర్ణించింది.ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో తన సన్నిహిత సంబంధాలు ఉన్నాయని స్పష్టంగా చెప్పారు. "నేను భారత్‌కు చాలా దగ్గరగా ఉన్నాను. భారత ప్రధానమంత్రి మోదీకి మరింత దగ్గరగా ఉన్నాను. కొన్ని రోజుల క్రితం ఆయనతో మాట్లాడాను. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాను. మన సంబంధాలు చాలా బాగున్నాయి" అని ట్రంప్ అన్నారు. ఇది మోదీ 75వ పుట్టిన రోజు శుభాకాంక్షల సందర్భంలో వచ్చింది. ముందు రోజే ప్రధాని మోదీ, ట్రంప్ అందించిన శుభాకాంక్షలకు స్పందిస్తూ, భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..?

**జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్.**

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 18:

మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి ప్రతిష్ఠాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్ఠాత్మకంగా మారిపోయింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీ హిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిందేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీ హిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది.

2 లో




# 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

✍ జయభేరి, హైదరాబాద్ :

దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని

...మిగతాది 2 లో

# ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించలేరు




✦ రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారం: కేంద్ర ఎన్నికల సంఘం

✍ జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని స్పష్టం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాహుల్ మాట్లాడుతున్నారని ఈసీ వ్యాఖ్యానించింది.ఈ మేరకు ఎన్నికల సంఘం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్ విధానంలో ఓట్లను నేరుగా తొలగించడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. ఓటరు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకుని, క్షేత్రస్థాయి విచారణ పూర్తయ్యాకే జాబితా నుంచి పేరును తొలగించడం జరుగుతుందని వివరించింది. ఈ ప్రక్రియ లేకుండా ఓట్లను తొలగించడం కుదరదని స్పష్టం చేసింది.కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు జరిగిందన్న రాహుల్ ఆరోపణలపై కూడా ఈసీ స్పందించింది. వాస్తవానికి, 2023లో ఆ నియోజకవర్గంలో జరిగిన

...మిగతాది 2 లో

# కవితతో భేటీ నేరమేనా



✍ జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 18:

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్.. తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు.త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్

...మిగతాది 2 లో

# ఇది గేమ్ ఛేంజర్

**జీఎస్టీ సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**




✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 18 :

రాష్ట్ర ఆదాయాలకు మొదట ఇబ్బందులు వచ్చినా, ఈ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని ఆయన గర్వంగా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీఎస్టీ గురించి మరోసారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీఎస్టీపై ఏపీ అసెంబ్లీలో జరిగిన చర్చలో మాట్లాడుతూ, ఇది దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే చారిత్రాత్మక సంస్కరణ అని తెలిపారు. ప్రారంభ దశలో రాష్ట్ర అధికారులైన ఆర్థిక శాఖ మంత్రి, ఆర్థిక కార్యదర్శి నష్టాలు వస్తాయని హెచ్చరించినా, దేశ ప్రయోజనాల కోసం మద్దతు ఇవ్వాలని తానే ఆదేశించానని చంద్రబాబు స్పష్టం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ, "జీఎస్టీతో తక్షణ లాభనష్టాల కంటే దీర్ఘకాలిక సంస్కరణలను చూడాలి. ఇది నిజంగా

...మిగతాది 2 లో



# అంబేద్కర్.. కరెప్షన్ కింగ్

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 18:

వీడు మామూలోడు కాదు, మాయలోడు. పేరు అంబేద్కర్, వృత్తి ప్రభుత్వ కొలువు, సైడ్ ప్రొఫెషన్ మాత్రం లంచం మింగడం.. విద్యుత్‌శాఖ ADE అంబేద్కర్ అవినీతి లీలలు అన్నీ ఇన్నీ కావు.. ఎన్నో.. ఎన్నెన్నో.. నిన్న 11 ప్రాంతాల్లో సోదాలు చేసి అంబేద్కర్‌ను అరెస్టు చేసింది ఏసీబీ. అతడే ఇవాళ న్యూస్‌పేపర్లలో హెడ్‌లైన్ వార్తయ్యాడు. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఈ అవినీతి చక్రవర్తి అక్రమాస్తులు 200 కోట్లకు పైమాటే. శేర్లింగంపల్లిలో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఐదు ఫ్లోర్ల బిల్డింగ్, 10 ఎకరాల్లో కెమికల్ కంపెనీ, 6 రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు.. అంబేద్కర్ అక్రమాస్తుల చిట్టా చాలా పెద్దదే ఉంది. రిమాండ్ రిపోర్టులో అంబేద్కర్ అంతులేని అవినీతి చరిత్రను బైటపెట్టింది ఏసీబీ. గతంలో జిహెచ్ఎంసీలో ఏఈగా చేశారు. డిస్కమ్‌లో, పటాన్‌చెరు, కెపిహెచ్‌బీ, గచ్చిబౌలిలో కూడా పనిచేశారు. ఎక్కడ చార్జ్ తీసుకున్న ప్రతీసారీ రీచార్జ్ అయ్యేవాడు. డ్యూటీ ఎక్కితే చాలు పైసావసూలే. మిస్టర్ అంబేద్కర్... కింగ్ ఆఫ్ కరప్షన్ ఎలా అయ్యాడో క్లియర్‌గా

...మిగతాది 2 లో

# లండన్ ను చుట్టేస్తున్న లోకేష్

✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 18:



ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తరచూ విదేశాల్లో పర్యటిస్తూ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తున్నారు. ఇలా కలిసే క్రమంలో చాలామంది పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నారా లోకేష్ లండన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో పెట్టుబడి పెట్టబోయే పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించేందుకు మాత్రమే నారా లోకేష్ లండన్ పర్యటన కొనసాగుతోంది. మరోవైపు తన పర్యటన విజయవంతంగా జరుగుతున్నట్టు నారా లోకేష్ స్వయంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపారు. లోకేష్ పర్యటన ఆంధ్రప్రదేశ్లో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విశాఖ సమ్మిట్ కు ప్రచారంగా.. విశాఖలో త్వరలో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..?

నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుంటోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించకపోయినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారంటున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది

## ట్రంప్, మోదీ స్నేహం మరోసారి...

**మోదీ ప్రతిస్పందన**

ట్రంప్ శుభాకాంక్షలకు సమాధానంగా మోదీ ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ "మీలా నేనూ భారత్-అమెరికా సమగ్ర, గ్లోబల్ భాగస్వామ్యాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్లడంలో కట్టుబడి ఉన్నాను. ఉక్రెయిన్ యుద్ధం శాంతియుత పరిష్కారం కోసం మీరు తీసుకుంటున్న ప్రయత్నాలకు మేము మద్దతు ఇస్తున్నాం" అని రాశారు. అదే సమయంలో ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్లో ఈ ఫోన్ సంభాషణను పంచుకున్నారు. "నా మిత్రుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో అద్భుతమైన సంభాషణ జరిగింది. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాను. ఆయన అద్భుతమైన పని చేస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు మీరు అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ట్రంప్-మోదీ మధ్య ఈ స్నేహపూర్వక మాటలు వెలువడుతున్న తరుణంలో, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలు మాత్రం కొంత ఉద్రిక్తతను ఎదుర్కొంటున్నాయి. ఇటీవల అమెరికా ప్రభుత్వం భారత వస్తువులపై భారీ సుంకాలు విధించింది. కొన్నింటిపై 50 శాతం వరకు దిగుమతి పన్నులు, రష్యా చమురు కొనుగోళ్లపై 25 శాతం టారిఫ్ విధించాయి. ఇవి ఇప్పటివరకు ఏ దేశంపైనా విధించిన కఠిన చర్యల్లో భాగంగా పరిగణించబడ్డాయి.

**కొత్త చర్చలు ప్రారంభం**

సుంకాల పెంపు తర్వాత ఇరు దేశాల మధ్య మొదటిసారి చర్చలు ఈ వారం జరిగాయి. ఈ చర్చలను అమెరికా "పాజిటివ్"గా అభివర్ణించింది. ఇరుపక్షాల మధ్య వాణిజ్య చర్చలకు తిరిగి ఊపు తెచ్చే ప్రయత్నంగా వీటిని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా, టారిఫ్ వివాదం మధ్య ఇరుదేశాలు దాదాపు ప్రతీ వారం వాణిజ్యం, మంత్రిత్వ స్థాయి, దౌత్యస్థాయి చర్చల్లో పాల్గొంటున్నాయి. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (BTA) కోసం ఇప్పటికే ఐదు రౌండ్ల చర్చలు పూర్తి కాగా, ఆరో రౌండ్ ఆగస్టు 25-29 మధ్య జరగాల్సి ఉండగా, సుంకాల పెంపు కారణంగా వాయిదా పడింది. మోదీ-ట్రంప్ వ్యక్తిగత అనుబంధం, పరస్పర శుభాకాంక్షలు ఇరుదేశాల సంబంధాల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. అయితే, వాణిజ్య సుంకాల వివాదం పరిష్కారానికి ఎంత త్వరగా చర్యలు తీసుకుంటారన్నదే రాబోయే కాలంలో భారత్-అమెరికా సంబంధాల దిశను నిర్ణయించనుంది.

## 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

తెలిపింది.ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీని వల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది.అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించలేరు

అక్రమాలను గుర్తించి, బయటపెట్టిందే తామని గుర్తుచేసింది. ఓట్ల తొలగింపునకు కొందరు ప్రయత్నించిన ఘటనపై తామే స్వయంగా కేసు నమోదు చేయించి ఎఫ్ఐఆర్ దాఖలు చేశామని తెలిపింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రాహుల్ గాంధీ లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరమని ఈసీ వర్గాలు పేర్కొన్నాయి. అలంద్‌లో ఘటన జరిగి ఏడాది గడిచిందని, కానీ జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు చేపట్టి కేవలం ఆరు నెలలే అవుతోందని ఈసీ వర్గాలు గుర్తుచేశాయి. సంబంధం లేని విషయంలో ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డాయి.

# దివాళా దిశగా పాకిస్తాన్

**ప్రస్తుతం పాకిస్తాన్లో ఆర్థిక, రాజకీయ గందరగోళం ఏర్పడింది. దాని కారణంగా ఈ దేశం దివాళా అంచున ఉంది. పాకిస్థాన్ పరిస్థితి గురించి ప్రపంచం మొత్తానికి బాగా తెలుసు. అదే సమయంలో ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గేందుకు పాకిస్థాన్ కూడా సిద్ధంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న కాలంలో ఈ దేశ పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం కనిపిస్తోంది.**




పాక్ పరిస్థితి కారణంగా ప్రపంచంలోని రెండు దేశాలు చాలా ఆందోళన చెందుతున్నాయి. ఈ రెండు దేశాలు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ రెండు దేశాలు పాకిస్తాన్‌లో చాలా పెట్టుబడులు పెట్టాయి కాబట్టి ఈ రెండు దేశాల ఆందోళన చెందుతున్నాయి. చైనా, జపాన్‌లు అమెరికా ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్నట్లే, పాకిస్థాన్ పరిస్థితి కారణంగా ఈ రెండు దేశాలు కూడా భారీ నష్టాలను చవిచూడవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో అనేక రకాల పరిస్థితులు సృష్టించబడుతున్నాయి. ఇందులో పాకిస్తాన్ పుంజుకునే పరిస్థితి ఎక్కడా కనిపించదు. విదేశీ రుణాలను తిరిగి చెల్లించడానికి పాకిస్తాన్ వద్ద ఎటువంటి నిధులు లేవు. పొరుగు దేశం వద్ద కేవలం 4 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు చైనా, యూఏఈ, సౌదీ అరేబియా పాకిస్థాన్‌కు సాయం చేస్తాయని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఈ దేశాలన్నీ కలిసి వచ్చిన తర్వాత కూడా పెద్దగా నిధులు సేకరించలేకపోయాయికొద్ది వారాలు పాకిస్తాన్‌లో వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. లక్షలాది మంది వరదల బారినపడ్డారు. జనజీవనం అస్తవ్యస్తమైంది.ఆహార పదార్థాల ధరలు కూడా బాగా పెరిగాయి. రెండు వారాల్లోనే పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో 20 కిలోల గోధుమ పిండి బస్తా ధర 2,500 రూపాయలకి చేరింది.బియ్యం ధరల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించింది.25 కిలోల బియ్యం సంచి ఇప్పుడు 9 వేల నుంచి 9,500 రూపాయలకు అమ్ముడవుతోంది, ఇంతకుముందు రూ.8 వేలు ఉండేదని కమిషన్ ఏజెంట్లు చెబుతున్నారు.25 కిలోల బియ్యం బస్తా ధర గతంలో కంటే 1,000 రూపాయలకు పైగా పెరిగింది. ఒక్కో కేజీకి 40 రూపాయల వరకూ పెరిగింది.వరదల తర్వాత, మార్కెట్‌కు గోధుమల సరఫరా తగ్గిందని, గోడౌన్లలో నిల్వ చేసిన ధాన్యం కూడా పాడైపోయిందని పిండి మిల్లుల యజమానులు చెబుతున్నారు. ధరలు పెరగడానికి ఇదే కారణమని వారంటున్నారు.అయితే, ఆహార పదార్థాల కొరత కంటే నిల్వలు దాచిపెట్టుకోవడం, లాభార్జన కోసం చూడడం వల్లే ధరలు పెరుగుతున్నాయని నిపుణులంటున్నారు.వరదల వల్ల కొరత ఏర్పడిందా? లేదంటే నిల్వలు దాచుకుంటున్నారా? ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి, పిండి మిల్లుల యజమానులు, ధాన్యం మార్కెట్‌కు చెందిన వ్యాపారులు, నిపుణులతో బీబీసీ మాట్లాడింది.పాకిస్తాన్‌లో గోధుమలు, పిండి ధరలు సాధారణంగా ఏటా సెప్టెంబర్ తర్వాత పెరుగుతాయి.ఈ సమయంలో, కొత్త పంట వచ్చినప్పుడు, ప్రజలు తమ అవసరాల కోసం గోధుమలు కొంటారు. అవి అయిపోతే మార్కెట్‌లో పిండి కొనడం ప్రారంభిస్తారు. పిండి మిల్లులు కూడా మార్కెట్ నుంచి గోధుమలను కొని పిండిగా మార్చి అమ్ముతాయి. దీనివల్ల డిమాండ్ పెరిగినప్పుడు.. పిండి, గోధుమల ధరలు కూడా పెరుగుతాయి. దీనిని 'సీజనల్ సైకిల్' అంటారు. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం తన గిడ్డంగులలోని గోధుమలను మార్కెట్లో విక్రయిస్తుంది.

స్టాక్ తక్కువగా ఉంటే దిగుమతులు చేసుకుంటారు. దీంతో ధరలు మామూలుగా ఉంటాయి.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ సంవత్సరం పాకిస్తాన్‌లో మొత్తం గోధుమ ఉత్పత్తి 29.6 మిలియన్ టన్నులు. 32 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రభుత్వం వద్ద అదనపు గోధుమ నిల్వలున్నాయి.ఐఎంఎఫ్ ఒత్తిడి, ప్రభుత్వ గిడ్డంగులలో అదనపు గోధుమలు ఉండటం వల్ల, ప్రభుత్వం రైతుల నుంచి గోధుమలు కొనలేదు. దీంతో, మార్కెట్లో ధరలు తగ్గడం మొదలైంది.గత ఏడాది మాండ్ (సుమారుగా 40 కిలోలు) గోధుమల ధర 3,900 రూపాయలుంటే.. ఇప్పుడు 1,800 నుంచి 2,000 రూపాయలకు తగ్గింది. అందుకే రైతులు నిరసనలు ప్రారంభించారు ."గోధుమ ధరలు తక్కువగా ఉన్నప్పుడు, సాధారణంగా గోధుమలను కొనని అనేక రంగాలవారు కూడా వాటిని కొనడం మొదలుపెట్టారు. ఉదాహరణకు పౌల్ట్రీ ఫీడ్, పశుగ్రాస ఫ్యాక్టరీల వంటివారు. ఎందుకంటే, దాణాలో ఉపయోగించే మొక్కజొన్న వంటి ఇతర పదార్థాల కంటే గోధుమలు చౌకగా ఉంటాయి" అని కమోడిటీ నిపుణులు షంసుల్ ఇస్లాం చెప్పారు.

ఈ సంవత్సరం పంట కోతల తర్వాత గోధుమ ధర తగ్గడం వల్ల, పిండి కూడా చౌకగా మారిందని ఆయన తెలిపారు."పాకిస్తాన్, భారత్ యుద్ధ సమయంలో బియ్యం, గోధుమల నిల్వల్లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. అప్పుడు పిండి మిల్లులు కూడా గోధుమలను నిల్వ చేశాయి. ఇతరులు కూడా రంగంలోకి దిగారు" అని షంసుల్ ఇస్లాం తెలిపారు.ఆగస్ట్ మధ్య నుంచి భారీ వర్షాల కారణంగా పంజాబ్‌లోని చాలా ప్రాంతాల్లో వరద పరిస్థితి కొనసాగుతోంది.ఆగస్ట్ చివరిలో కేంద్ర ఆహార భద్రతా మంత్రి రాణా తన్వీర్ అహ్మద్ అధ్యక్షతన గోధుమ బోర్డు సమావేశం జరిగింది. దేశంలో తగినంత గోధుమ నిల్వలు ఉన్నందున, ప్రభుత్వం గోధుమలను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయించారు. గోధుమలను దిగుమతి చేసుకోబోమని ప్రభుత్వం చేసిన ప్రకటన తర్వాత తమ ఇష్టానుసారం మార్కెట్లో ధరలను పెంచొచ్చు, తగ్గించొచ్చు అని నిల్వదారులు గ్రహించారు" అని షంసుల్ ఇస్లాం అన్నారు. ఒక మాండ్ గోధుమలను 2,200 రూపాయలకు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు 4,000 రూపాయల చొప్పున అమ్ముతున్నారని, అందుకే వినియోగదారులకు పిండి రేటు పెరిగిందని ఆయన తెలిపారు. మార్కెట్లో గోధుమల ధరలు పెరగడం వల్లే పిండి ధర పెరుగుతోందని ఫ్లోర్ మిల్ అసోసియేషన్ వాదిస్తోందని షంసుల్ ఇస్లాం అంటున్నారు.20 కిలోల బ్యాగ్ ధర 1,500 రూపాయలు నుంచి 2,500 రూపాయలకు పెరిగిందని ఆయన అన్నారు.ఇటీవల, పంజాబ్ ప్రభుత్వం గోధుమ నిల్వలపై చర్య తీసుకుని, పశుగ్రాస మిల్లుల గోడౌన్ల నుంచి లక్ష టన్నులకు పైగా గోధుమలను స్వాధీనం చేసుకుంది.ఈ గోధుమలను ఒక్కో మాండ్‌కు 3,000 రూపాయల చొప్పున, 20 కిలోల పిండి బస్తాను 1,810 రూపాయల చొప్పున విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంజాబ్‌లో ధరలను స్థిరీకరించడానికి, ప్రభుత్వం ప్రతి నెలా కనీసం 5 లక్షల టన్నుల గోధుమలను మార్కెట్లోకి విడుదల చేయాల్సి ఉంటుందని పిండి మిల్లుల సంఘం అంటోంది.పాకిస్తాన్‌లో పిండి ధరలు అకస్మాత్తుగా పెరిగిన తర్వాత, ఖైబర్ పఖ్తుంఖ్వాలో 20 కిలోల పిండి బ్యాగ్ 900 నుంచి 1,000 రూపాయలకు అమ్ముడవుతోంది. ఇప్పుడు అదే 20 కిలోల బ్యాగ్ 2,400 రూపాయల నుంచి 2,500 రూపాయలకు అమ్ముడవుతోంది. పిండి ధర పెరగడంతో, బ్రెడ్ ధర కూడా పెరిగింది.ఖైబర్ పఖ్తుంఖ్వా గోధుమల కోసం పంజాబ్‌పై ఆధారపడి ఉందని ఖైబర్ పఖ్తుంఖ్వా ఆహార మంత్రి జహీర్ షాహ్ టోరో బీబీసీ ప్రతినిధి అజీజుల్లాహ్ ఖాన్‌తో చెప్పారు. బలూచిస్తాన్ రాజధాని క్వెట్టాతో సహా ఇతర ప్రాంతాలలో కూడా పిండి ధర గణనీయంగా పెరిగింది. గతంలో 1600 రూపాయలకి లభించే 20 కిలోల పిండి సంచి ఇప్పుడు 2,000 నుంచి 2,100 రూపాయలకు పెరిగింది. మార్కెట్లో సరఫరా కొరత కారణంగా పిండి ధర పెరిగిందని స్థానిక వ్యాపారులు అంటుంటే.. వరదలు, పంజాబ్ నుంచి పిండి రవాణాపై నిషేధం దీనికి ప్రధాన కారణమని ఆహార శాఖ అధికారులు చెబుతున్నారు.గోధుమలు, పిండి ధరలు పెరిగిన తరువాత ప్రావిన్షియల్ ప్రభుత్వం గోధుమలు, పిండి, ఇతర గోధుమ ఉత్పత్తుల అంతర్‌ప్రాంతీయ తరలింపును నిషేధించిందని పంజాబ్ ప్రభుత్వం చెబుతోంది.

## లండన్ ను చుట్టేస్తున్న లోకేష్

ఏపీ ప్రభుత్వం పార్టనర్షిప్ సమ్మిట్ 2025 నిర్వహిస్తోంది. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సమ్మిట్ కు సంబంధించి లండన్ లో లోకేష్ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సమ్మిట్ ను భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, ఏపీ ప్రభుత్వం, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. లండన్ లో పెట్టుబడుదారులను ఆకర్షించేందుకుగాను సుమారు 150 మంది పెట్టుబడిదారులతో ఈ రోడ్ షో కొనసాగనుంది. ముఖ్యంగా లోకేష్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్, ఫిన్ టెక్, ఫార్మా, హెల్త్ కేర్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడ్ టక్ వంటి రంగాలపై దృష్టి పెట్టారు. ఈ రంగాలలో ఏపీలో ఉన్న అవకాశాలను వివరించే ప్రయత్నం చేశారు.లోకేష్ లండన్ పర్యటన విజయవంతంగా జరుగుతోంది. ఈ రోడ్డు షో ద్వారా పెట్టుబడులను ఆకర్షించి.. కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నదే లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. గత ఏడాది అమెరికాలో పర్యటించారు నరా లోకేష్. శాన్ ఫ్రాన్సిస్కో లో కూడా ఇలాంటి ప్రచారాలు నిర్వహించారు. అప్పట్లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శాంతను నారాయణన్ తో సమావేశం అయ్యారు. దీంతో కొన్ని సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడ్డాయి. ఆ మధ్యన లోకేష్ సీఎం చంద్రబాబు తో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు. కొన్ని సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా లండన్ పర్యటన ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## అంబేద్కర్.. కరెప్షన్ కింగ్

చెబుతోంది అతడి రిమాండ్ రిపోర్ట్. బినామీ సతీష్ ఇంట్లో రూ. 2.58 కోట్లు సీజ్ చేశారు. ఒకేసారి ఇంత మొత్తంలో డబ్బు దొరకటం ఏసీబీ చరిత్రలోనే ఫస్ట్‌టైమ్. ప్రభుత్వ అధికారిగా ఉంటూనే కెమికల్ ఫ్యాక్టరీ పెట్టే స్థాయికి ఎదిగారంటే అంబేద్కర్ చేతివాటం ఎంతో అర్థం చేసుకోవచ్చు. సూర్యాపేటలో అంతార్ కెమికల్స్ పేరుతో రెండేళ్ల కిందట ప్రారంభించిన కంపెనీలో ఈ పెద్దమనిషి డైరెక్టర్‌గా ఉన్నారు. తాను పక్కనే ఉండి బినామీలతోనే పనులు కానిస్తూ, అక్రమంగా సంపాదించిన పైసల్ని పదింతలు చేసుకునేవాడు. బినామీలకు కాంట్రాక్టు పనులు ఇప్పించినట్టు కూడా అభియోగాలున్నాయి. ఐటీ కారిడార్‌లో హైరైజ్ బిల్డింగులు ఎక్కువ. వాటికి విద్యుత్ కనెక్షన్లు కావాలంటే సారువారి చేయి తడపందే పనయ్యేది కాదు. కనెక్షన్ ఇచ్చేందుకు లోడ్ సరిపోదని సాకు చెబుతూ వారి వద్దనుండి కోట్లలో లంచం తీసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో తేల్చారు. వట్టినాగులపల్లిలో వివాదాస్పద వెంచర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వొద్దని హైకోర్టు ఆదేశించినా ఖాతరు చేయలేదని ఫిర్యాదులున్నాయి. ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రైవేట్ కంపెనీలు పెట్టడం, ఊరూరా బినామీల్ని ఏర్పాటు చేసుకుని, వాళ్ల ద్వారా కథ నడిపించడం.. ఇలా రెచ్చిపోయిన అంబేద్కర్ సారు.. అసలు కంటే కొసరుకే ప్రయారిటీలిచ్చి, వందలకోట్లకు పడగలెత్తాడు. ఆ కథ కాస్తా అడ్డం తిరిగి, ఏసీబీకి చిక్కి ఇప్పుడు ఊచలు లెక్కబెడుతున్నాడు. ఏసీబీ కోర్టులో అంబేద్కర్ ను ప్రవేశపెట్టగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాగా.. దర్యాప్తులో ముున్ముందు మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## కవితతో భేటీ నేరమేనా

చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.. వాళ్లు జాగృతిలో చేరిపోతున్నారనో..లేదంటే త్వరలోనే చేరబోతున్నారనో టాక్ బయలుదెరుతోంది. తాజాగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి విషయమే ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కవితను ఆహ్వానించేందుకు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి కలిశారు. అక్కడి నుంచి నేరుగా తెలంగాణ భవన్కు చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి..తాను బీఆర్ఎస్ను వదిలే ప్రసక్తే లేదని, కేటీఆర్ వెంటే తన ప్రయాణం అని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఎవరు ఏ పనిమీద కవితను కలవడానికి వెళ్లినా..వెంటనే వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారనే ప్రచారం జరగడం నేతలకు కోపం తెప్పిస్తోందట. కవితను అలా కలిశారో లేదో ఇలా.. మీడియాకు, సోషల్ మీడియాలో న్యూస్ రావడం చూసి షాక్ అవుతున్నారట. దీంతో ఇప్పుడు కవిత ఇంటికి కాదు..ఆ దరిదాపుల్లోకి వెళ్లడానికే జంకుతున్నారట బీఆర్ఎస్ నేతలు. కవిత అంశం ఎక్కడైనా చర్చకు వచ్చినా సైలెంట్‌గా ఉండిపోతున్నారే తప్ప ఎందుకొచ్చిన గొడవని ఎవ్వరు పెద్దగా స్పందించడం లేదట.

## ఇది గేమ్ ఛేంజర్

గేమ్ ఛేంజర్ అవుతుంది. దేశానికి ఆదాయం పెరిగితే అభివృద్ధి వేగవంతం అవుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు. జీఎస్టీ పన్ను నిర్మాణం నాలుగు స్థాయిలుగా - 5%, 12%, 18%, 28%గా ఉండటంతో కొన్ని ఉత్పత్తులకు సంబంధించి పన్ను మార్పులు గందరగోళం కలిగించిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ, ఈ సంస్కరణలు దేశ ఆర్థిక శక్తిని మరింత బలపరుస్తాయని నమ్మకం వ్యక్తం చేశారు.

**పవన్ కల్యాణ్ తీర్మానం**

జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా అసెంబ్లీలో తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జీఎస్టీ రిఫార్మ్‌స్‌ను ఏపీ ప్రభుత్వం స్వాగతిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయాలకు మొదట ఇబ్బందులు వచ్చినా, ఈ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని ఆయన గర్వంగా తెలిపారు. జీఎస్టీ రిఫార్మ్‌స్‌లో భాగంగా పాలు, పెరుగులపై పన్ను 5% నుంచి పూర్తిగా రద్దు చేయడం, అలాగే నిత్యావసరాల ధరలపై పన్ను 18% నుంచి 5%కు తగ్గించడం ప్రజలకు ఉపశమనం కలిగిస్తోందని పవన్ కల్యాణ్ వివరించారు. సిమెంట్‌పై పన్ను 28% నుంచి 18%కు తగ్గించారని, దీంతో నిర్మాణ రంగానికి ఊరట లభిస్తుందని అన్నారు.

జీఎస్టీ అమలులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించిందని అసెంబ్లీలో స్పష్టం చేశారు. రాష్ట్రం మద్దతు ఇవ్వడం వల్లనే దేశవ్యాప్తంగా ఈ సంస్కరణలు విజయవంతమయ్యాయని నేతలు గుర్తుచేశారు. తక్షణ ఆదాయ నష్టం ఉన్నా, దీర్ఘకాలంలో రాష్ట్రానికి లాభదాయకమవుతుందని ప్రభుత్వం నమ్ముతోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు కలిపి చూస్తే, జీఎస్టీ సంస్కరణలు కేవలం పన్ను మార్పులు కాకుండా దేశ ఆర్థిక నిర్మాణాన్ని బలపరిచే మహత్తర చర్యగా కనిపిస్తోంది. రైతుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరికీ ఉపశమనం కలిగించేలా ఈ మార్పులు ఉన్నాయని అసెంబ్లీలో స్పష్టంగా ప్రతిపాదించారు. దీంతో జీఎస్టీపై ఏపీ ప్రభుత్వం మరోసారి తమ సానుకూల వైఖరిని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఈ సంస్కరణలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# రక్తదాన శిబిరం విజయవంతం




**జయభేరి, మేడిపల్లి :**

బిజెపి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా... పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లిలో జిల్లా భారతీయ జనతా యువ మోర్చా, బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే NVSS ప్రభాకర్. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... సేవాపక్షంలో భాగంగా... భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా మూడు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం. ఆన్లైన్లో గేమ్స్ ఆడటం వల్ల అప్పులు చేసి యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనిని ఆపడానికి వాటిని రద్దు చేశారు. ఈ విషయం ప్రజల్లోకి తీసుకొని పోవడం. ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్ నియంత్రించడం. జీఎస్టీ తగ్గింపు ప్రతిఫలాలు ప్రజలకు అందేలా చూడడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. నారీ శక్తిని బలోపేతం చేయడం కోసం నారీవందనం కార్యక్రమం చేస్తున్నారు. అన్నిరంగాల్లో మహిళల పాత్ర మనదేశంలో మరువలేనిది. జై జవాన్ జై కిసాన్ నినాదం ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి... జాతిపిత గాంధీ, మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముగ్గురి జన్మదినోత్సవాలు పురస్కరించుకొని సేవా పక్షంలో భాగంగా 15 రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరినీ సమన్వయం చేసుకొని వారిని భాగస్వామ్యులు చేసి విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రతి బీజేపీ కార్యకర్త నాయకులకు అభినందనలు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శోభా రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుమల్ రెడ్డి, BJYM జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి, గీతారం, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు స్వరూప్ చంద్ర, బాల్ రెడ్డి, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నవరాత్రులకు యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా దేవి లక్కీ లాటరి విడుదల

**జయభేరి, పరవాడ:**

మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగబోయె దుర్గాదేవి నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా దుర్గాదేవి లక్కీ లాటరిని బుధవారం రాత్రి మాజీ. సర్పంచ్ చుక్కా రాము నాయుడు స్వగృహం వద్ద అసోసియేషన్ సభ్యులు, పెద్దలు సమక్షంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపార వేత్త కంకటాల శివ చేతులు మీదగా దుర్గాదేవి లక్కీ లాటరీని అసోసియేషన్ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి చుక్కా రవి కుమార్ మాట్లాడుతూ.. లక్కీ లాటరీ వెల 10రూ/ కి పది బాహుమతులతో 5 కన్స్యూలేషన్ ప్రైజెతో ఈ లక్కీ లాటరి పెట్టడం జరిగిందని ప్రతి ఏడాది లాగే విజయదశమి ముందు రోజు అమ్మవారి స్టేజి వద్ద గ్రామ ప్రజల సమక్షంలో పెద్దలు చేతులు మీదగా డ్రా తియ్యడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ టీడీపీ నాయుకులు పయిల రామచంద్రరావు,మాజీ ఉప సర్పంచ్, వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు, రొంగలి అప్పలనాయుడు, చుక్కా రవి కుమార్, పరవాడ జగదీష్, కసిరెడ్డి అప్పలరాజు, చుక్కా అప్పలనాయుడు, చుక్కా నోమో,రెడ్డి నారాయణరావు, గండి శ్రీనివాసరావు, గండి సన్యాసిరావు, బండారు ఆనంద్, దుద్దిపూడి వెంకటేష్, తేలు రమణజీ, బొడ్డు బుజ్జి, గండి సురేష్, పైలా నాయుడు, గండి రమేష్, పయిల సన్యాసిరావు, శిర సన్యాసిరావు, గండి రాఘవ, చుక్కా కుమార్, రాజాన దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాలరిపేట మహిళా హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం జాలరిపేటలో ఇటీవల జరిగిన జాలరిపేట గ్రామానికి చెందిన వోలిశెట్టి కోదండ ఇంటిలో సహజీవనం చేస్తూ ఉన్న మహిళ లక్ష్మి వయసు సుమారు 45 ఏళ్లు ఉన్నా ఈమెను సెప్టెంబర్ 17 న ఉదయం 9 గంటలకు జరిగిన గొడవలో దాడి చేసి హత్య చేసినట్లు తెలడంతో కేసు నోమోదు చేసి పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో సెప్టెంబర్ 18 2025 మధ్యాహ్నం 12:30 గంటలకు పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద పరవాడ సీఐ ఆర్ మల్లికార్జున రావు ముద్దాయి వోలిశెట్టి కోదండను అరెస్టు చేశారు.నిందితుడిని న్యాయపరమైన అన్ని ప్రక్రియల అనంతరం అనకాపల్లి 11వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వద్ద రిమాండ్ నిమిత్తం హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ ఇవ్వగా విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడమైందని తదుపరి కేసు దర్యాప్తు కొనసాగుతుందని పరవాడ పోలీస్ శాఖ వారు తెలియజేసారు.

## పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం

✦ కేయూ రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రం

**జయభేరి, హన్మకొండ, సెప్టెంబర్ 18:**



కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురువారం విశేషంగా విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రం మాట్లాడుతూ.. ఆర్.ఎస్.ఎస్ దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని, ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని, ఇటువంటి సేవా భావం అందరికీ ఆదర్శమని అన్నారు.


ఉత్సవ వక్తగా హాజరైన నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన" కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ —— ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు.

అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవకులు సమాజాన్ని సంఘటితం చేసి వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ చిలుకమారి సంజీవ, సీడీసీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ. జీ. దామోదర్, కేయూ ఈసీ మెంబర్ చిర్రరాజు, ప్రొ. స్వర్ణలత, ప్రొ. మమత, ప్రొ. మంజుల, ప్రొ. మామిడాల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయండి


✦ దసరాలోపు ప్రజలకు మంచినీళ్ళు అందించి దప్పిక తీర్చండి

✦ స్థానిక సమస్యలపై పీర్జాదిగూడ కమిషనర్ కి వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి మల్లా రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నగర ప్రజలకు దసరాలోపు మంచినీళ్ళు అందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకు మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లా రెడ్డి, మాజీమేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరంలోని పలు కాలనీలలో ప్రజలు ఏదురుకుంటున్న సమస్యలపై మాజీ కార్పొరేటర్లు, ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి కలిసి వినతిపత్రం అందజేసారు. ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగ లోగ ప్రజలకు మంచినీళ్లు అందించాలని అవసరమైన చోట నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, సిసి రోడ్డు, డ్రైనేజి వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన పనులు ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. కమీషనర్ సానుకూలంగా స్పందంచారని అన్ని పనులకు టెండర్ వేశారని, మన సమస్యలు అన్ని ముందే అంచనా వేశారని దసరా లోపు అన్ని పనులు పూర్తిచేస్తారని తనదైన శైలిలో అన్నారు. ఈ కార్యక్రమంలో DE, AE, అధికారులు, మాజీ కార్పొరేటర్లు దొంతురి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, జిలాని పాషా, కోనేటి వెంకట్, యాసారంశ్రీనివాస్, అమర్ పటేల్, బత్తుల కిరణ్ కాలనీల నాయకులు, పాల్గొన్నారు.



## వివిధ దేవాలయాల బోర్డులకు ఛైర్మన్లు ఖరారు

**జయభేరి, అమరావతి:**

రాష్ట్రంలోని వివిధ దేవాలయాల బోర్డులకు ఛైర్మన్లు, టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీలకు ప్రెసిడెంట్లను కూటమి ప్రభుత్వం నియమించింది శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం - పోతుగుంట రమేశ్ నాయుడు, శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా - కొట్టె సాయి ప్రసాద్, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం - వి. సురేంద్ర బాబు (మణి నాయుడు), శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి - బొర్రా రాధాకృష్ణ (గాంధీ), శ్రీ వెంకటేశ్వర ఆలయం, వాడపల్లి - ముదునూరి వెంకట్రాజు, టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీలకు ప్రెసిడెంట్లు. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - ఏ.వి. రెడ్డి.

టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, హిమాయత్నగర్, హైదరాబాద్ - నేమూరి శంకర్ గౌడ్. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, బెంగళూరు - వీరాంజనేయులు.

టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, ఢిల్లీ - ఎదుగుండ్ల సుమంత్ రెడ్డి. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, ముంబై - గౌతమ్ సింగానియా. టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ, విశాఖపట్నం - వెంకట పట్టాభిరామ్ చోడే.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

✦ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

సుభాస్ చంద్ర బోస్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ పార్క్ లో జరిగిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, BRS పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలని అధ్యక్షుడు ఇంద్ర పాల్, వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాష్పాల్ గౌడ్, వాసులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జయభేరి, మల్లాపూర్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్ కాలనీల్లో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో GHMC DE రూపా, AE శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**జయభేరి, మల్లాపూర్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎలిఫెంట్ సర్కిల్ కూడలి వద్ద మహనీయుల విగ్రహాల ముందు కూడలిని అత్యాధునిక హంగులతో కోటి పదమూడు లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులకు గార్డెనింగ్, ఫుట్ పాత్, వివిధ అకృతిల విషయమై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ DE రూపా, AE శ్రవంతి మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో తూము మరమ్మతులు

✦ కాప్రా చెరువు కట్ట నీ పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్.



**జయభేరి, కాప్రా :**

కాప్రా చెరువు నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్థానికులతో కలిసి గురువారం పరిశీలించడం జరిగింది. అక్కడ తూము ద్వారా నీరు బయటకి పోతున్నాయని వారు ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వంత నిధులతో తూము ముపియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ఉద్రిక్తత

**జయభేరి, అనంతపురం:**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. చికిత్స పొందుతున్న మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభాకర్ బాబును పరామర్శించిన తర్వాత, తాడిపత్రి వెళ్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డిని కొండాపురం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. కాగా దుండగుల దాడిలో సూర్య ప్రభాకర్ బాబు గాయపడ్డారు.

# స్వచ్ఛభారత్ ఒక్క అడుగు పరిశుభ్రత వైపు

- రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ నిర్వహించిన బీజేపీ నాయకులు
- ముఖ్య అతిథులుగాపాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య.

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 18 :**



నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే బుధవారం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన కార్యక్రమం, గురువారం ఫరూఖ్ నగర్ మండల అద్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందే బాబయ్య , పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అందే బాబయ్య మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకు మనం ఆరోగ్యంగా ఉంటూ మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకల్లో బాగంగా ఈ రోజు పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని, ప్రధాని గా ఎన్నికైన తర్వాత మోదీ స్వచ్ఛ భారత్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని వాటితో ఎంతో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ఇక్కడ భక్తులకు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, త్వరలో భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని అధికార పార్టీని మరియు దేవాదాయ శాఖ ను డిమాండ్ చేశారు.

పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ; మోదీ 75 వ పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న సేవ పక్షంలో బాగంగా ఈ రోజు ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం జరిగిందనీ కానీ ఇక్కడికి వస్తే ఎన్నో భక్తుల అసౌక్యాలు, అధికార పార్టీ డొల్ల తనం బయట పడిందని తెలిపారు. పుట్టు లింగంగా పేరు పొందిన ఎంతో ప్రసిద్ధి కాంచిన ఈ యొక్క పుణ్యక్షేత్రం అభివృద్ధి కి ఏమాత్రం నోచుకోలేదని అధికార పార్టీ , దేవాదాయ శాఖ పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఉత్తమ ప్రగల్భాలు పలిగే స్థానిక ఎమ్మెల్యే కు ఈ దేవాలయం కనిపించడం లేదా అని ప్రశ్నించారు రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధం, వీధిలైట్లు, సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యాలు ప్రతి ఒక్కటి ఈ మాత్రం అభివృద్ధి జరగ లేదని, హిందూ దేవాలయాల పైన ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేరీ విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్,ఇసునాతి శ్రీనివాస్, హరిబుషణ్, దోడల వెంకటేష్,పసుల ప్రశాంత్, మిద్దె గణేష్, విట్యాల నర్సింహ, శివశంకర్, వినోద్ నాయక్, బోయ కుర్మయ్య,కృష్ణా, హనుమంత్,బలరాజ్ గౌడ్,రమేష్‌గౌడ్, నర్సింలు రాజు నాయక్,రంగయ్య గౌడ్, లక్ష్మణ్ చారి , తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా దేవరకొండ పట్టణంలో మేధరు సంఘం నాయకులు, వెదురు కుల వృత్తి సభ్యులు, BC నాయకులు పాల్గొన్నఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక వేత్త, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తక్షణమే మేధరులకు 10 ఎకరాల భూమిని నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే అధికారులు కేటాయించాలని కోరారు. మేదర్ల యొక్క వృత్తిని పరిరక్షించాలని, కాలుష్య పూరితమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించేటటువంటి వెదురు మొక్కలను పెంచి కాలుష్య రహితమైనటువంటి సమాజం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరి కుప్పల ఆర్మీశీను, లౌడియా భాష చౌహన్, అప్పం వీరయ్య, రెడ్డి కోటేశ్వరరావు, సురకారం దశరథ గౌడ్, మేదర సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలి



**జయభేరి, బయ్యారం, సెప్టెంబర్ 18:**

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించుటకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ బాలికలు గాంధీ విగ్రహ కూడలిలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ తమ పాఠశాలలో సోషల్ టీచర్ లేకపోవడం వలన బోధన కుంటుపడుతుందని తెలిపారు.6నుంచి 10తరగతులు వరకు కొనసాగుతున్న పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటివరకు సాంఘిక శాస్త్రంలో ఒక్క పాఠ్యాంశం కూడా బోధించకపోవడం వలన బోర్డు పరీక్షలలో ఎలా ఉత్తీర్ణత సాధిస్తామో తెలియని అయోమయంలో ఉన్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి చొరవ తీసుకొని సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు కోరారు.

## డైలీ వేజ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 18:**

గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ ,కాంటినింజెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కై సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఆశ్రమ బాలికల వసతిగృహం ఎదుట డైలీ వేజ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను గురువారం సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, కొత్త మెనూ ప్రకారం అదనంగా కార్మికులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెల్లించాలని, గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో డైలీ వెజ్ కార్మికులు వీరన్న, సత్యం, నరసింహారావు, లక్ష్మి, పార్వతి, జానకమ్మ, వెంకటేశ్వర్లు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## AVOPA దేవరకొండ సర్వసభ్య సమావేశము



**జయభేరి, దేవరకొండ :**

బచ్పన్ ఆక్స్ఫర్డ్ స్కూలులో AVOPA దేవరకొండ వారి సర్వసభ్య సమావేశములో 2025 _ 2027 సంవత్సరములకు నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా సముద్రాల ప్రభాకర్ వ్యవహరించారు. అధ్యక్షులుగా గుద్దేటి జంగయ్య, కార్యదర్శిగా గోవిందు కొండయ్య ఆర్థిక కార్యదర్శిగా కొందూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దామెర మురళి, సముద్రాల శ్రీనయ్య, దామెర కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులుగా రేపాల శ్రీనివాస్, యాదా ప్రవీణ్, కే పూర్ణచంద్రావు, కార్యవర్గ సభ్యులుగా బికుమాండ్ల లక్ష్మీనారాయణ, ఆలంపల్లి శ్రీనివాసులు, మిరియాల అశోక్, కర్నాటి పురుషోత్తం, సముద్రాల వినోద్, మిరియాల చిన్న భరతయ్య. ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ దేవరకొండ డివిజన్లో అవోప సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని సభ్యులకు ధన్యవాదములు తెలియజేసినారు.

## లయన్స్ క్లబ్ సేవలు మరువ లేనివి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**జయభేరి, పీఏ పల్లి :**



లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పీ ఏ పల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అంగడిపేట ఎక్స్ రోడ్ లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.లయన్స్ క్లబ్ ఆఫ్ పీ ఏ పల్లి అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ తో పాటు కార్యదర్శులు, కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పీ ఏ పల్లి ఆధ్వర్యంలో పెద్ద అడిశర్లపల్లి, గుడిపల్లి మండలల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సి ఆర్ పి) లకు ఉత్తమ ఉపాధ్యాయ సిఆర్పి పురస్కారాలను అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు, పారిశుద్ధ్య సిబ్బందికి పురస్కారాలు తో పాటు గుడిపల్లిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ముచర్ల శ్రీకాంత్ యాదవ్ నగదు బహుమతి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. నిస్వార్థ సేవకు లైన్స్ క్లబ్ ప్రతీకలని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్, సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ పీ ఏ పల్లి అధ్యక్షులు ముచ్చర్ల ఏడు కొండలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, గుడిపల్లి మండల విద్యాశాఖ అధికారి సముద్రాల శ్రీనయ్య, లయన్స్ క్లబ్ మెంబర్స్ ముచర్ల శ్రీకాంత్ యాదవ్, పాల్వాయి రంగారెడ్డి, వడ్లపల్లి చంద్రారెడ్డి, గండూరి మార్కండేయ, కేతావత్ మునా, లకుమారపు మల్లయ్య, బుడిగబోయిన వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## దట్టంగా పెరిగిన చెట్ల పొదలు, ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారులు

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 18:**



మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నకిష్టపురం నుండి సత్యనారాయణపురం వెళ్లే రహదారికి ఇరుపక్కల ఏపుగా దట్టంగా పెరిగిన చెట్ల పొదలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రహదారిపై ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రతిరోజూ ఉదయాన్నే ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగస్తులు, మహిళలు, విద్యార్థులు, రైతులు ఈ రహదారి నుండే వెళ్తుండటం గమనార్హం. దట్టమైన మొక్కలు పెరిగిపోయి దానికి తోడు ప్రమాదకరంగా ఉన్న మూలమలుపులతో ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు ఈ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా జీవితాంతం అంగవైకల్యం ఏర్పడి కుటుంబానికి తీరని బాధలు మిగిల్చిన సందర్భాలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టాలు సంభవించే ముందు అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరుపక్కల విస్తరించిన ముళ్లచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

**ముళ్ల చెట్లను తొలగిస్తాము..**
**మంగమ్మ, ఎంపీడీఓ గార్ల**

రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిపోయి ప్రజల రవాణకు అసౌకర్యంగా మారిపోయి, ప్రమాదాలకు కారణం అవుతున్న పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు తొలగించేలా గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ కు ఆదేశిస్తాను.వీలైనంత త్వరగా తొలగించే ప్రయత్నం చేస్తాము.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఆసరా

- సీఎం సహాయ నిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 18 :**



పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరోగ్యశ్రీ తో పాటు సీఎం సహాయ నిధి చెక్కులను ఫరూఖ్ నగర్ మండలం కు చెందిన సుమారు 60 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రా అర్థిక పరిస్థితి బాగాలేకున్న పేద ప్రజలను అదుకొవలని, వారికి అండగా ఉండాలనె ఉద్దేశంతో ఒక్క వైపు ఆరోగ్య శ్రీ వైద్యం చేయిస్తూ మరోపక్క సియం రిలీఫ్ పండు చెక్కులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీం, బాలరాజ్ గౌడ్, దర్శన్, శ్రీను నాయక్, సురేష్ అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సేవ మార్గం బాదే పల్లి పులి రాజు గౌడ్

**జయభేరి, చింతపల్లి :**

నాగార్జునసాగర్ హైదరాబాద్ వింజమూర్ గేట్ దేవల తండా సమీపంలో పెద్దపెద్ద మట్టి కుప్పల పెల్లలు రాళ్లు రోడ్డుపైన పలడంతో ఎవరు పట్టించుకోకపోవడం తో అక్కడి నుండి వెలుతున్న ఎస్టిమేరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ చెందిన బాదేపల్లి పులి రాజ్ గౌడ్ గురువారం మధ్యాహ్నం మాల్వైపు నుంచి చింతపల్లి వెళుతూ ఉండగా వాటిని గమనించి తన బైక్ ను సైడుకు ఆపి తను స్వయంగా వాటిని తీసి పక్కన వేయడం జరిగింది పలురు నాయకులు అధికారులు అభినందించారు.

## ఉత్తమ LEL HM గా డి రాజేందర్ రెడ్డి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజక వర్గం స్థాయిలో దేవరకొండ లోని వాసవి కళ్యాణ మండపంలో గుండ్లపల్లి మండలం ఉత్తమ LFL HM గా ఎంపికైన డి రాజేందర్ రెడ్డి నీ దేవరకొండ నేనావత్ బాలు నాయక్ సన్మానించినారు వీరితోపాటు డిండి మండలం నుంచి 23 మందినీ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎస్ టి యు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**జయభేరి, దాచేపల్లి:**

మండల కేంద్రమైన దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని సిపిఐ కళ్యాణ మండపం నందు (ఎస్ టి యు) ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన మంద రాజశేఖర్, మరియు పావులూరి వాణిశ్రీ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, రాష్ట్ర జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన

- కేటిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- రైతులు చనిపోతే కేటిఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి
- కలెక్టర్ జోలికి వస్తే బిఆర్ఎస్ ని ఏజెన్సీ లో రెడ్ బుక్ లో పెడతాం అని హెచ్చరిక
- కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం
- కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 18 :**



బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీలవల్ల మోసపోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు.ఏజెన్సీ ఆదివాసీ రైతులకు,ప్రజలకు న్యాయం చేసే అధికారుల పైన ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా.. అధికారం పోయినా మార్పు రాలేదా అని కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. కలెక్టర్పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కే టి ఆర్,గుదవర్తి నర్సింహా మూర్తి కి వ్యతిరేకంగా గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో రైతులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, గంట సేపు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ విమర్శలు అధికార ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి.. మాకేం ఇబ్బంది లేదన్నారు. కానీ చేసే దివాకరా టి ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేటిఆర్ పైన కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. బహుళజాతి కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయంలో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని ఆయన బిఆర్ పార్టీని,కేటిఆర్ ని నిలదీశారు.గుడవర్తి నర్సింమూర్తి ఏజెన్సీ రైతులను కోట్ల రూపాయలకు ముంచినందుకు కేటిఆర్ అతని ముందు శిరస్సు వంచి నమస్కరించారా అని ప్రశ్నించారు.బాధ్యతా యుతమైన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి ప్రజల పక్షాన నిజాయితీగా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు.జిల్లా కలెక్టర్ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని తెలియజేసారు.ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు, వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు,కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చూస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఓడించినా ఇంకా మీకు బుద్ధి రాలేదా అని ఏద్దేవా చేసారు. అధికారంలో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ..అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు.ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి డి శర్మ, ఎస్ ఆర్ శంకరణ్, విపి గౌతమ్, ప్రవీణ్ ప్రకాష్, గిరిధర్ , యోగితా రానా, దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. యావదు ఆస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు.1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీలో ఎటువంటి హక్కు ఇవ్వలేదని,వలస గిరిజనేతరులకు ఏజెన్సీలో ఆస్తి హక్కు రద్దు అయిందని అన్నారు.ఆస్తి హక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు.ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బి ఆర్ ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్,రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారని రైతులు తెలిపారు.కలెక్టర్ చిత్ర పటానికి రైతులు, మహిళలు పాలాభిషేకం చేసారు.కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కేటిఆర్ డౌన్, డౌన్ అని నినాదాలు చేసారు.కేటిఆర్, గుడవర్తి నర్సింహా మూర్తి రైతులకు,కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుడవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు.గుడవర్తి యావదస్తీ పైన ఆస్తుల పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు.జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్,వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ,ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ,చిలకమ్మా, సుశీల, అపర్ణ, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ప్రజలు యువత పాల్గొన్నారు.





## పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులుగా

- తాళ్లపల్లి రాజు

**జయభేరి, హన్మకొండ, సెప్టెంబర్ 18:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షునిగా నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయినీ రాజేందర్ రెడ్డికి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డికి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపనైనది. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవ చేస్తానని తెలియజేస్తున్నాను.

## బాగ్ లింగంపల్లిలో వర్షం కష్టాలు

**జయభేరి, హైదరాబాద్:**

కుండపోత వర్షంతో ముషీరాబాద్ నియోజకవర్గం, రాంనగర్ డివిజన్, బాగ్ లింగంపల్లి లోని బృందావన్ కాలనీ వాసులు నడుము లోటు వర్షపు నీటి ప్రవాహంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, సంబంధిత జిహెచ్ఎంసి, హైడ్రా, రెవిన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడంతో జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ శ రామానుజ రెడ్డి బృందావన్ కాలనీ లో పర్యటించి కాలనీ వాసులతో వారి సమస్య గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గతం వరం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పరిసర ప్రాంతాలలోని వర్షపు నీరు బృందావన్ కాలనీ లోని సెంట్ గాబ్రియేల్ ఉన్నత పాఠశాల వీధిలోకి ప్రవహించి ఇండ్లల్లో నడుములోతు వర్షపు నీటిలో నివాసితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, కాలనీ లో పాఠశాల ఎదురుగా ఉన్న పోచమ్మ దేవస్థానంతో బాటు, తమ ఇండ్లలోని నిత్యావసర సరుకులు సైతం వర్షపు నీటిలో మునిగిపోయాయని, తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ కి తమ గోడు వెల్లబోసుకోవడం జరిగింది. జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ రామానుజ రెడ్డి ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

## రోడ్లపై ఇసుక లారీలను నిలపకూడదు

- చర్ల - వెంకటాపురం ప్రధాన రహదారిపై సిపిఎం శ్రేణుల బైఠాయింపు.
- నేడు పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టులతో చర్చలు.

**జయభేరి, వెంకటాపురం :**



వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలపకూడదని,సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమై,ఆర్టీసీ బస్సులు రాకపోకలు లేక ఒకవైపు ప్రయాణికులు, విద్యార్థులు ఉద్యోగులు నానా అవస్థలు పడుతుంటే, ధ్వంసమైన రోడ్లపై ఇసుక లారీలను నిలిపి ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా రోడ్లపైనే ఇసుక లారీలను లోడింగ్ చేస్తున్నారని ఆరోపించారు.దీంతో మూలిగే నక్కపై తాటి పండు పడినట్లుగా ఉందని అన్నారు. అసలే రోడ్లు బాగా లేక ఆర్టీసీ బస్సులు పూర్తిస్థాయిలో నడపడం లేదని, రోడ్లపై ఇసుక లారీలను లోడింగ్ చేయడం వల్ల ప్రతి రోజూ ట్రాఫిక్ సమస్యలను ప్రయాణికులు, విద్యార్థులు,ఉద్యోగులు, తీవ్రంగా ఎదుర్కొంటున్నారని, ఇసుక లారీల వల్ల 30 కిలోమీటర్ల ప్రయాణం మూడు నుండి నాలుగు గంటలు పడుతుందని ఆరోపించారు. ప్రజలు రోజువారి పనుల నిమిత్తం తమ గమ్య స్థానాన్ని చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో ఏటూరు నాగారం ఏఎస్పీ, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి సమస్య తీవ్రతను పార్టీ తీసుకువెళ్లిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ టిఎస్ఎండిసి పిఓ తో మాట్లాడారు. ఈ సమస్య పరిష్కారానికి నేడు పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టర్లు టిఎస్ఎఫ్డిసిపిఓ పార్టీ ప్రతినిధులతో మాట్లాడి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, మండల నాయకులు కుమ్మరి శ్రీను,కట్ల నరసింహాచారి,కోగిల మాణిక్యం,గొంది రమణయ్య,కోగిల ముతేష్,సంజీవ,కుర్సం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు బయపడొద్దు





- బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నేనున్నా
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- కొత్తపేట, ఇప్పలపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 18 :**

బిఆర్ఎస్ కార్యకర్తలపైన పెట్టె అక్రమ కేసులకు ఎవరు బయపడొద్దని అవసరమైతే కార్యకర్తల కోసం ఎక్కడికైనా రావడానికి నేను సిద్ధంగా ఉన్నానని కేశంపేట మండలంలోని కొత్తపెట్ మరియు ఇప్పలపల్లి గ్రామాలలో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్,ప్యారసాని లక్ష్మమ్మ, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్,కొమ్ముగారి అక్షయ్ కుమార్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామైకర్ నవీన్ కుమార్,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి జంగయ్య,కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,అల్వాల్ మాజీ సర్పంచ్ శ్రీను,పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,

కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి ,తొమిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య,నిడదవెల్లి మాజీ సర్పంచ్ జంగయ్య,సంతాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,నాగిల వెంకటేష్,బద్రు నాయక్ మాజీ ఉప సర్పంచ్ నరేష్,సాజీద్ ఇప్పలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు జగన్ రెడ్డి,సాజీద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 18:**

ఇద్దరు పిల్లల మిస్సింగ్ కేసును పోలీసులు చేదించిన సంఘటన తుర్కపల్లి మండలంలో జరిగింది. ఎస్సై తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామ పరిధిలోని చోక్లా తండాలో బస్వాపూర్ ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కూలీల పిల్లలు అబ్దుల్, ప్రీతి కుమారి తండాలో ఆడుకుంటూ గురువారం ఉదయం సమయంలో కనిపించకుండా పోయారని అన్నారు. అకస్మాత్తుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసుకుని చిన్నారుల కోసం గాలింపు చర్యలను ప్రారంభించినట్లు తెలిపారు. యాదగిరిగుట్ట ఏసిపి పి. శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ ఎం .శంకర్ గౌడ్ సూచనలు మేరకు పోలీసు సిబ్బందితో చౌక్లా తండాకు చేరుకొని తప్పిపోయిన పిల్లల ఫోటోలు సేకరించి, గాలింపు చర్యలు చేపట్టినట్లు మధ్యాహ్నం ఇద్దరి పిల్లలను భువనగిరి మండలం వనపర్తి గ్రామంలో గుర్తించామని ఏసీపీ శ్రీనివాస నాయుడు సమక్షంలో వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించినట్లు తెలిపారు. పిల్లలు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో మిస్సింగ్ కేస్ కథ సుఖాంతంగా ముగిసింది. సమాచార అందుకున్న క్షణాల్లోనే రంగంలోకి దిగి పిల్లల ఆచూకీ కనిపెట్టిన ఎస్సై, సిబ్బందిని పలువురు అభినందించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 18:**

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలేరులో ఫ్రెండ్స్ క్లబ్ లో నిర్వహించిన సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జిల్లా స్థాయి జట్టుకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన ఆకుల సాత్విక, బానోతు అమూల్య గుంటి ప్రణతి, బానోతు శివరాజ్ లు ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ జిల్లా ముష్కల్ పట్టణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 18:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల సైదులు, శక్తి కేంద్రం ప్రబారి శత్రు నాయక్, మండల సేవా పక్షం కన్వీనర్ మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, యాట పెంటయ్య, కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేష్, చాంద్ పాషా, పాముల రామచంద్రం, డొంకెన రాజు గౌడ్, గుండెబోయిన మల్లేశం, పెండెం నరసింహులు ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, మోత్కుపల్లి బిక్షపతి, మేకల పాండు యాదవ్, కందుకూరి వేణు, రాగుల శేఖర్, బత్తుల అనిల్ కుమార్, ఆకుల భాస్కర్, రేఖల బాలరాజు, బోగీకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

- తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి.18 :**

లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లిలో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పెళ్లికాని యువతులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజే పాటలకు యువతులతో కలిసి ఎమ్మెల్యే స్టెప్పులేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...ఈ తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. తీజ్ వంటి పండుగలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.



# సీఎం రేవంత్ తో బ్రిటిష్ హై కమిషనర్ భేటీ

జయభేరి, హైదరాబాద్:

యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ అంతర్జాతీయ స్కాలర్షిప్ విషయంలో కోఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించాలన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సూత్రప్రాయంగా ఆంగీకరించారు. భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వారితో పాటు డిప్యూటీ హైకమిషనర్ (హైదరాబాద్) గారెత్ విన్ ఓవెన్, , పొలిటికల్ ఎకానమీ సలహాదారు నళిని రఘురామన్ కూడా ఉన్నారు. యూకే ప్రభుత్వం అంతర్జాతీయ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ లో భాగంగా అందిస్తున్న చెవెనింగ్ స్కాలర్షిప్ లను కోఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణకు చెందిన మెరిట్ విద్యార్థులకు అందించడానికి ఈ సందర్భంగా అంగీకరించారు. విద్య, సాంకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు ముఖ్యమంత్రి కి వివరించారు. యూకేలోని యూనివర్సిటీల్లో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం అక్కడి వర్సిటీలు అడ్మిషన్లు, ఇతరత్రా కార్యక్రమాలను హైదరాబాద్ నుంచి ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణలో కొత్తగా తీసుకురానున్న ఎడ్యుకేషన్ పాలసీ ముసాయిదా గురించి ముఖ్యమంత్రి, బ్రిటిష్ హైకమిషనర్ కి వివరించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ అందించడానికి లిండీ కామెరాన్ సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలని, ప్రధానంగా జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్ సెంటర్లు, వివిధ అకాడమీలకు సంబంధిత రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలన్న ముఖ్యమంత్రి విజ్ఞప్తి పట్ల బ్రిటిషన్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎంలలో అభ్యర్థుల కలర్ ఫోటోలు



జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరకూ పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే అభ్యర్థుల కలర్ ఫోటోలను కూడా ఉంచనున్నట్టు తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫోటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న బిహార్ శాసనసభ ఎన్నికల నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఈసీ ప్రకారం.. ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ఈవీఎంలపై అభ్యర్థుల కలర్ ఫోటోను ఉంచనున్నారు. 'ఎన్నికల ప్రక్రియలను మరింత సులభతరం, పారదర్శకం కోసం, ఓటర్ల సౌలభ్యాన్ని మరింత పెంచడానికి గత 6 నెలల్లో తీసుకున్న 28 సంస్కరణల సరసన ఇది నిలుస్తుంది' అని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది. ఈవీఎంలపై పోటీచేసే అభ్యర్థుల సీరియల్ నెంబర్లు, పేర్లు ఒకే రకమైన ఫాంట్ టైప్‌లో, పెద్ద అక్షరాలలో ముద్రించినున్నారు. తద్వారా ఓటర్లు సులభంగా చదవగలిగేలా ఉంటుంది. అలాగే, ఈవీఎం బ్యాలెట్ 70 జీఎస్ఎం పేపర్‌పై ముద్రించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పింక్ కలర్ పేపర్, ఈ అప్‌గ్రేడ్ చేసిన బ్యాలెట్ పేపర్లు బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో మొదలవుతుందని ఈసీ స్పష్టం చేసిందికాగా, ఈవీఎంలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని, బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాదు, బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేది విపక్షాల వాదన. దీనిపై రాహుల్ గాంధీ బిహార్‌లో 'ఓటు చోరీ యాత్ర' చేపట్టిన విషయం తెలిసిందే. మరోవైపు, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై దుమారం రేగుతోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే.. రద్దుచేస్తామని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఇదే సమయంలో ఓటర్ నమోదుకు ఆధార్ కార్డును కూడా 12వ పత్రంగా తీసుకోవాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 7న ఈ అంశంపై చివర విచారణ జరిపి, కేసును ముగిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ అంశంపై తాము ఇచ్చే తీర్పు దేశం మొత్తానికి వర్తిస్తుందని తేల్చిచెప్పింది.

# మార్వాడీ హటావో కు వ్యతిరేకం

జయభేరి, కుత్బుల్లాపూర్ :

మాజీ యమ్.యల్.ఏ మైనంపల్లి హనుమంత్ రావు మీడియాతో మాట్లాడారు. మనమంతా భారతీయులం. భారతీయులంతా ఎక్కడైనా జీవించవచ్చు. మార్వాడీ హటావో నినాదానికి నేను వ్యతిరేకం. ఇది ఏ రాజకీయ పార్టీకి సంభదం లేదు... అందరికి ఒక్కటే రాజ్యాంగం...అందరికీ ఒక్కటే పాస్ పోర్ట్. విదేశాలలో మన భారతీయులు ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాదు మినీ ఇండియా. వివిధ రాష్ట్రాలలో మన తెలంగాణ వారు స్థిర నివాస ఏర్పచుకొన్నారు. ఈ భీజం పెరిగి పెద్దదైతే మనమే నష్ట పోతాము.. అభివృద్ధి కుంటు పడుతుంది. కులాల వారిగా మతాల వారిగా విడిపోతే నష్టపోయేది మనమే. నీవు నేను కలిస్తే మనం. మనం మనం కలిస్తే జనం. ఎక్కడో జరిగిన పొరపాటు ఇక్కడ రుద్దడం సరికాదు... తప్పు చేసిన వారు శిక్షార్హులు.... అందరు కలసి సమైక్యంగా కలిసి ఉందామని పిలుపునిచ్చారు.

# 21నుంచి బతుకమ్మ సంబరాలు

## 28న అక్కడ గిన్నిస్ రికార్డ్ స్థాయిలో వేడుకలు

జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 18:

బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను జరపనుంది. ఈ మేరకు కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన వరంగల్ జిల్లా వేయి స్తంభాల గుడిలో వేడుకలను ప్రారంభించి.. 30న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ముగింపు వేడుకలు జరపనున్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సంబురాల్లో భాగంగా సాంస్కృతిక కళాసారథుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. హైదరాబాద్‌లో ఎంపిక చేసిన జంక్షన్లు, టూరిజం హోటళ్లు, రైల్వే, బస్ స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, యూనివర్శిటీల్లో బతుకమ్మ ప్రతిమలు నెలకొల్పాలని అధికారులకు మంత్రి సూచించారు.



### సంబురాల షెడ్యూల్ ఇలా..

- 21న సాయంత్రం వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం. అదేరోజు ఉదయం హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం.
- 22న హైదరాబాద్ శిల్పారామం. మహబూబ్ నగర్ పిల్లలమర్రి వద్ద బతుకమ్మ వేడుకలు.
- 23న నాగార్జున సాగర్ బుద్ధవనం వద్ద.
- 24న జయశంకర్ జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం ఆవరణంలో, కరీంనగర్ ఐటీ సెంటర్లో.
- 25న భద్రాచలం ఆలయం వద్ద, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో బతుమకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.
- 25 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.
- 26న నిజామాబాద్ అలీసాగర్ రిజర్వాయర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లో సంబురాలు జరుగుతాయి. అదేరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ఉదయం సైకిల్ ర్యాలీ ఉంటుంది.
- 27వ తేదీ ఉదయం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మహిళల బైక్ ర్యాలీ. సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్.
- 28వ తేదీన ఎల్బీ స్టేడియంలో 10వేలకుపైగా మహిళలతో గిన్నిస్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహణ. 50 అడుగుల ఎత్తున బతుకమ్మను అలంకరించనున్నారు.
- 29న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ పోటీలు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సరస్ ఫెయిర్. అదేవిధంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆర్‌డబ్ల్యూఏ , హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు, పోటీలు.
- 30న ట్యాంక్‌బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్. వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా, జపనీయుల ప్రదర్శన నిర్వహిస్తారు. రాత్రికి సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షోతో సంబురాలు ముగుస్తాయి.

### చూడడానికి రెండు కళ్లు చాలవు

ఈ సంవత్సరం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో ఈ నెల 28న 50 అడుగుల బతుకమ్మను ఆవిష్కరించనున్నారు. ప్రపంచంలోనే ఇది అతి ఎత్తైన బతుకమ్మగా రూపొందించనున్నారు. ఈ అద్భుతమైన రంగుల రంగుల పుష్పాలతో నిర్మితమై, కళ, ప్రకృతి అనుసంధానాన్ని ప్రదర్శిస్తుంది. ఈ రచన నిర్మాణంలో సాంప్రదాయ రీతులతో సమన్వయం చేసి, అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు.

ఈ 50 అడుగుల బతుకమ్మ కళాత్మక ల్యాండ్‌మార్క్‌గా, సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది. దీని డిజైన్ స్థానిక వృక్షజాతులు, బతుకమ్మ సంప్రదాయాల నుండి స్ఫూర్తి పొందింది. ఇది ఈ ఉత్సవానికి ఒక ప్రత్యేక ఆకర్షణను జోడిస్తుంది. ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమాలు. ఈ భారీ బతుకమ్మ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారుల సంగీత, నృత్య ప్రదర్శనలు, పూల రచనలపై వర్క్‌షాప్‌లు, బతుకమ్మ చరిత్రను తెలిపే ప్రదర్శనలు ఉంటాయి. మహిళలు అంతా పెద్ద ఎత్తున ఒకచోట చేరి, ఆనందం, సామూహిక భాగస్వామ్యం, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందిస్తుంది.బతుకమ్మ పండుగ విజయవంతం కావడంలో మహిళలు, స్వచ్ఛంద సేవకుల పాత్ర కీలకం.

వారు తమ సమయం, నైపుణ్యాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఉత్సవానికి ఒక ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టిస్తారు. ఈ పండుగ సమాజంలో ఐక్యతను, సామూహిక ఆనందాన్ని తీసుకొస్తుంది. ప్రజలు ఈ సందర్భంలో ఒకచోట చేరి, తమ సంస్కృతిని, వారసత్వాన్ని జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఉత్సవం వివిధ సంస్కృతులను కలుపుతూ, ప్రకృతి, సమాజం యొక్క సౌందర్యాన్ని జరుపుకుంటుంది.



# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

- ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి:
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జయభేరి, కరీంనగర్:




సైగల భాష అందరూ నేర్చుకోవాలని ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు.

ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లో ఈడీ దాడులు

జయభేరి, సికింద్రాబాద్ :

వెస్ట్ మారేడుపల్లిలోని వెల్లింగ్టన్ ఎంక్లేవ్ లో ఉన్న వ్యాపారవేత్త బూరుగు రమేష్ అతని కుమారుడు విక్రాంత్ నివాసాలపై ఈడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. విల్లా నెంబర్ 26 లో నివాసం ఉంటున్న బూరుగు రమేష్ నివాసంలో ఉదయం నుండి ఈడీ అధికారులు సోదాలు ప్రారంభించారు. రెండు బృందాలతో ఈడి అధికారులు సోదాలు చేస్తున్నారు. కాస్పో లీగల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మహాదేవ జువెలర్స్ తోపాటు రాజశ్రీ ఫుడ్స్ లో బూరుగు విక్రాంత్ డైరెక్టర్ గా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా బంగారం దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది

# చిత్స్వరూప!


తే.గీ. ఈప్సితమ్ములు నెరవేర్చి ఈశ్వరుండు
కరుణ జూపుచు మమ్ముల గాచుచుండు
ఆత్మ కాముల మైనచో అదియె మేలు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. మనసు శాంతి నిండ మనుగడ సాగించి
బ్రతుకు చున్న మేలు వెతలు లేక
అదియె పరమ సుఖము అంది వచ్చిన
యట్లు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. సాక్షి గాను యుండి సకలము చేయించు
నదియె అంతరాత్మ యగును సుమ్మి!
ఇచ్ఛ నాది గాని ఈశ్వరుండు నడుపు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. శుభము గూర్చెడి మాటలే సుఖము గలుగ
వినుచు నుందుము గాకను వీనులందు
కనులతో మంగళములను కాంచ గలిగి;
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

తే.గీ. భోగముల యందు దొరకదు;యోగ
మహిమ
వలన పరమాత్మ దొరకును భవ్య ముగను
సాధనే చేయవలయును సవ్యముగను
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734



# వర్షాకాలంలో బట్టల దుర్వాసనతో ఇబ్బందా?

వర్షాకాలంలో దుస్తులు త్వరగా ఆరకపోవడం, వాటి నుంచి దుర్వాసన రావడం చాలా సాధారణం. తేమతో కూడిన వాతావరణం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. అయితే, కొన్ని సులభమైన చిట్కాలను పాటిస్తే, ఈ దుర్వాసనను సులభంగా దూరం చేసుకోవచ్చు. వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణం చల్లగా, తేమగా మారుతుంది. ఈ సమయంలో దుస్తులు ఆరడానికి చాలా సమయం పడుతుంది.

మూడు, నాలుగు రోజులు గడిచినా బట్టలు తడిగా ఉండిపోవడం, వాటి నుంచి చెడు వాసన రావడం చాలామందికి ఎదురయ్యే సమస్య. ఎంత పెర్ఫ్యూమ్ కొట్టినా ఆ వాసన వదలదు, ఫలితంగా ఆ దుస్తులు ధరించడం కష్టంగా మారుతుంది. అయితే, ఈ సమస్యకు కొన్ని సులభమైన పరిష్కారాలు ఉన్నాయి.

**1. నిమ్మరసంతో దుర్వాసనకు చెక్:**

మీరు దుస్తులు ఉతికేటప్పుడు వాడే సర్ఫ్‌లో (డిటర్జెంట్‌లో) కొద్దిగా నిమ్మరసం కలపడం వల్ల దుర్వాసన రాకుండా ఉంటుంది. నిమ్మరసంలో ఉండే విటమిన్ సి వాసనను తొలగించడమే కాకుండా, దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపుతుంది. ఇది దుస్తులకు సహజమైన సువాసనను అందిస్తుంది.

**2. బేకింగ్ సోడా:**

దుస్తులు ఉతికే డిటర్జెంట్‌లో బేకింగ్ సోడా కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనాలు కలుగుతాయి. బేకింగ్ సోడా ఒక అద్భుతమైన వాసన నివారిణి. ఇది దుస్తులలోని చెడు వాసనలను గ్రహించి తొలగిస్తుంది. అలాగే, ఉతికిన తర్వాత దుస్తులకు మంచి సువాసన కోసం కంఫర్ట్ వంటి ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్‌లను ఉపయోగించడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి.

**3. కర్పూరం బిళ్ళతో సువాసన:**

వర్షాకాలంలో దుస్తుల నుంచి దుర్వాసనను పోగొట్టడానికి కర్పూరం బిళ్ళలు కూడా చాలా ఉపయోగపడతాయి. దుస్తులు ఆరిన తర్వాత లేదా వాటిని అలమరాలో భద్రపరిచేటప్పుడు, కొన్ని కర్పూరం బిళ్ళలను దుస్తుల మధ్య ఉంచండి. కర్పూరం సహజంగా సువాసనను వెదజల్లి, దుస్తులకు తాజాగా ఉండేలా చేస్తుంది. ఇది తేమను కూడా కొంతవరకు గ్రహిస్తుంది.

**4. వాషింగ్ మెషిన్, డ్రైయర్ వాడకం:**

ఈ రోజుల్లో చాలామంది వాషింగ్ మెషిన్, డ్రైయర్లను ఉపయోగిస్తున్నారు. ఇవి దుస్తులను త్వరగా ఆరబెట్టడంలో సహాయపడతాయి. అయితే, కొన్నిసార్లు డ్రైయర్ వాడినా కూడా తేమ వల్ల దుర్వాసన రావొచ్చు. పైన చెప్పిన చిట్కాలు వాషింగ్ మెషిన్‌లో ఉతికిన దుస్తులకు కూడా వర్తిస్తాయి. డ్రైయర్‌లో ఆరబెట్టిన తర్వాత కూడా తేలికపాటి దుర్వాసన అనిపిస్తే, ఈ నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా కర్పూరం చిట్కాలను పాటించవచ్చు. ఈ చిన్న చిన్న చిట్కాలను పాటించడం ద్వారా వర్షాకాలంలో మీ దుస్తులు తాజాగా, సువాసనభరితంగా ఉండేలా చూసుకోవచ్చు.



# పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.


పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజ పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు. కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?**

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

**కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?**

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. ఈ సీజన్లలో కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువసేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి. పండ్ల నుండి అన్ని పోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



# మహిళలు.. ఈ వ్యాయామాలతో పీరియడ్స్ నొప్పి దూరం..

ఋతుక్రమ నొప్పి నుండి ఉపశమనం పొందడానికి సున్నితమైన వ్యాయామం గొప్ప మార్గం. కొన్ని ప్రభావవంతమైన వ్యాయామాలలో పెల్విక్ టిల్ట్‌లు, నడుము, గ్లూట్ స్ట్రెచింగ్‌లు, పిల్లల భంగిమ వంటి యోగా భంగిమలు ఉన్నాయి. నడక, ఈత, తేలికపాటి కార్డియో కూడా రక్త ప్రసరణను మెరుగుపరచడం, సహజ నొప్పి నివారణ మందులుగా పనిచేసే ఎండార్ఫిన్‌లను విడుదల చేయడం ద్వారా సహాయపడతాయి.

**పెల్విక్ టిల్ట్స్ :**

మీ మోకాళ్లను వంచి, పాదాలను నేలపై ఉంచి మీ వీపు మీద పడుకోండి. మీ పొత్తికడుపు కండరాలను నిమగ్నం చేస్తూ, మీ పెల్విస్‌ను మెల్లగా పైకి వంచండి. కొన్ని సెకన్ల పాటు అలాగే ఉండి, ఆపై విశ్రాంతి తీసుకోండి. దీన్ని 1015 సార్లు పునరావృతం చేయండి. ఇలా చేస్తే ఋతుక్రమ నొప్పి నుంచి బయటపవచ్చు.

**నడుము కింది భాగం, గ్లూట్ స్ట్రెచ్:**

మీ కుడి పాదాన్ని ముందుకు, ఎడమ పాదాన్ని వెనుకకు ఉంచి, మడమను పైకి లేపి ప్రారంభించండి. మీ ముందు మోకాలిని వంచి, మీ చేతులను తలపైకి చాచండి. సాగదీసేటప్పుడు మీ తుంటిని కుడి వైపుకు బయటికి కదిలించండి. దీనివల్ల పీరియడ్ పెయిన్ దూరం అవుతుంది.

**పిల్లల భంగిమ:**

నేలపై మోకరిల్లి మీ మడమల మీద తిరిగి కూర్చోండి. ముందుకు వంగి, మీ మొండెంను మీ తొడల మధ్య ఉంచండి. మీ చేతులను ముందుకు చాచండి లేదా వాటిని మీ వైపులా విశ్రాంతి తీసుకోండి. ఈ భంగిమను కొన్ని నిమిషాలు పట్టుకోండి. ఈ భంగిమ ద్వారా ఋతుక్రమ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఇతర ఉపయోగకరమైన వ్యాయామాలు:**

సున్నితమైన యోగా భంగిమలు కండరాలను సడలించడానికి మరియు ఉద్రిక్తతను తగ్గించడానికి సహాయపడతాయి. చురుకైన నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు నొప్పిని తగ్గిస్తుంది. నీటిలో ఈత సామర్థ్యం మద్దతు, సున్నితమైన వ్యాయామాన్ని అందిస్తుంది. కొన్ని పైలేట్స్ వ్యాయామాలు కోర్ కండరాలను బలోపేతం చేస్తాయి మరియు భంగిమను మెరుగుపరుస్తాయి.

**ముఖ్యమైన విషయాలు:**

ఏదైనా వ్యాయామం నొప్పిని కలిగిస్తే, ఆగి విశ్రాంతి తీసుకోండి. భారీ వ్యాయామాలు కొన్నిసార్లు తిమ్మిరిని మరింత తీవ్రతరం చేస్తాయి. పుష్కలంగా నీరు త్రాగడం వల్ల కండరాల తిమ్మిరిని నివారించవచ్చు. హీటింగ్ ప్యాడ్ వేయడం లేదా వెచ్చని స్నానం చేయడం కూడా ఉపశమనం కలిగిస్తుంది.






## 'లిటిల్ హార్ట్స్ ' సినిమాను మిస్ చేసుకున్న టాలీవుడ్ ఫేమస్ హీరో ఎవరో తెలుసా?

ప్రముఖ యూట్యూబర్ మౌళి తనూజ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా లిటిల్ హార్ట్స్. సాయి మార్తాండ్ తెరకెక్కించిన ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో శివానీ నాగారం హీరోయిన్ గా నటించింది. రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, సత్య కృష్ణన్, జయకృష్ణ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్ వెబ్ సిరీస్ తో ఆకట్టుకున్న దర్శకుడు ఆదిత్య హసన్ నిర్మాతగా మారి లిటిల్ హార్ట్స్ సినిమాను నిర్మించాడు. టీచర్స్ డే కానుకగా సెప్టెంబర్ 05న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఫస్ట్ షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా యూత్ ను ఈ మూవీ తెగ ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ సైతం ఈ సినిమాను చూసేందుకు థియేటర్లకు వెళుతున్నారు. కేవలం రూ. 2 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ లిటిల్ హార్ట్స్ మూవీ ఇప్పటివరకు సుమారు రూ. 40 కోట్ల దాకా కలెక్ట్ చేసిందని తెలుస్తోంది. మహేష్ బాబు, అల్లు అర్జున్, నాని, మంచు మనోజ్, అడివి శేష్ తదితర స్టార్ హీరోలు కూడా ఈ సినిమాను చూసి ప్రశంసల వర్షం కురిపించారు. ప్రస్తుతం థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో దూసుకెళుతోన్న ఈ లిటిల్ హార్ట్స్ మూవీ గురించి ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.లిటిల్ హార్ట్స్ సినిమాలో మౌళి తండ్రిగా ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల నటించారు. అయితే మొదట ఈ పాత్ర కోసం దర్శకుడు సాయి మార్తాండ్ వేరొకరిని అనుకున్నారట. మౌళి తండ్రి రోల్ కోసం జగపతిబాబును తీసుకోవాలనుకున్నాడట. ఆయనకు స్క్రిప్ట్ కూడ వినిపించారట. జగ్గూభాయ్ కు కూడా సినిమా కథ పిచ్చిపిచ్చిగా నచ్చేసిందట. అయితే అప్పటికే ఉన్న కమిట్మెంట్స్ తో లిటిల్ హార్ట్స్ సినిమాలో జగపతి బాబు నటించలేకపోయారట. ఈ విషయాన్ని దర్శకుడు సాయి మార్తాండ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

## తుదిదశలో అఖండ 2




వరుసగా నాలుగు విజయాల తర్వాత అయిదో సక్సెస్ కోసం 'అఖండ 2 – తాండవం'తో రాబోతున్నారు అగ్రహీరో నందమూరి బాలకృష్ణ. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంచనాలు కూడా భారీగానే ఉన్నాయి. బాలయ్య నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఇప్పటికే తెలుగుతోపాటు హిందీ డబ్బింగ్ కూడా బాలకృష్ణ పూర్తిచేసేశారట. ఇదిలావుంటే.. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. గురువారం హైదరాబాద్‌లో చివరి పాట చిత్రీకరణ మొదలైంది. కథలో కీలక సమయంలో వచ్చే ఈ పార్టీ సాంగ్ చిత్రీకరణతో షూటింగ్ పార్ట్ కంప్లీట్ అవుతుందని మేకర్స్ తెలిపారు. డిసెంబర్ తొలివారంలో సినిమా విడుదల కానుంది. సమయం కావాల్సినంత ఉండటంతో నిర్మాణానంతర కార్యక్రమాలను కూల్‌గా ముగించనున్నారు. సంయుక్త మీనన్, ప్రగ్యా జైశ్వాల్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. తమన్ సంగీత దర్శకుడు. 14 రీల్స్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి తేజస్వినీ నందమూరి సమర్పకురాలు.

## అందంతో గత్తర లేపుతున్న మడోన్నా..



ఈ అమ్మడు మొదట మలయాళంలో విడుదలైన ఒక మ్యూజిక్ షోలో యాంకర్‌గా పని చేసింది. ఈ షో ద్వారా ఫేమస్ అయ్యి తొలిసారి సినిమాల్లో నటించే అవకాశం అందుకుంది. అలాగే సినిమాల్లోనూ మంచి సక్సెస్ అందుకుంది. ఇదిలా ఉంటే అల్ఫోన్స్ దర్శకత్వంలో నివిన్ పౌలీ, సాయి పల్లవి, మడోనా, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన "ప్రేమమ్" చిత్రం 2015లో విడుదలైంది. ఈ చిత్రం మలయాళంలోనే కాకుండా తమిళం, తెలుగు భాషల్లో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీని తరువాత, ఆమె 2016లో నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించిన విజయ్ సేతుపతి చిత్రం వాలంతుమ్ పార్థియంతో తమిళ తెరపైకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో నాగ చైతన్య నటించిన ప్రేమమ్ సినిమాతో పరిచయం అయ్యింది. చాలా కాలం తర్వాత నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించింది. ప్రస్తుతం మడోనా తెలుగు సినిమాల కంటే తమిళ్, మలయాళ సినిమాల పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటోంది ఈ అమ్మడు.

## రెండు వేలకు మించి ఖర్చుపెట్టను!



అరంగ్రేటం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం హిందీ, తెలుగు భాషల్లో ఈ భామ భారీ చిత్రాల్లో నటిస్తున్నది. అల్లు అర్జున్‌అట్లీ కాంబో చిత్రంలో ఈ సొగసరి ఓ కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. వరుస భారీ సినిమాలతో ఆర్థికంగా కోరుకున్న స్థాయికి చేరుకున్నప్పటికీ.. ఖర్చు విషయంలో మాత్రం పొదుపు పాటిస్తుందట ఈ అమ్మడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూ సందర్భంగా డబ్బుపై నియంత్రణ ఉండాలంటూ మృణాల్ చెప్పిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. 'నాకు ఖరీదైన దుస్తులు కొనడం అస్సలు ఇష్టం ఉండదు. వాటి కోసం ఎంతో ఖర్చుపెడతాం. ఏదో ఒక సందర్భంలో ధరించడం తప్ప అవి ఎక్కువ సమయం బీరువాల్లోనే ఉండిపోతాయి. అందుకే దుస్తుల విషయంలో రెండుమూడు వేలకంటే ఎక్కువగా ఖర్చు చేయను. ఫిల్మ్ ఈవెంట్‌స్‌కు మాత్రం కాస్త ఖరీదైన డిజైనర్ క్లాత్స్ ధరిస్తాను. అయితే వాటిని అద్దెకు తెచ్చుకుంటాను. అంత డబ్బులు పెట్టి ఎప్పుడూ బట్టలు కొనను' అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

## హెవీ ఎంటర్ టైన్ మెంట్ తో మరో 30 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం "Kర్యాంప్" మూవీ



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "Kర్యాంప్" రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ప్రేక్షకులకు హెవీ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చేందుకు మరో 30 రోజుల్లో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "Kర్యాంప్" మూవీ 30 డేస్ కౌంట్ డౌన్ బిగిన్ చేసిన సందర్భంగా సినిమా మేకింగ్ నుంచి స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు మేకర్స్. ఆన్ లొకేషన్ లో ఎంత ఫన్ ఉందో ఈ వీడియో ద్వారా తెలుస్తోంది. టీమ్ ఎంజాయ్ చేసిన ఇదే ఫన్ ను థియేటర్స్ లో ప్రేక్షకులకూ "Kర్యాంప్" అందించబోతోంది. "Kర్యాంప్" సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "Kర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. నటీనటులు కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**